

మంగోలియన్ అధికారులతో మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

# మెట్రో ఎండీని కలిసిన మంగోలియన్ అధికారులు

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):** ప్రపంచంలోనే అతిపెద్ద పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ పూర్తయిందని మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన మంగోలియన్ ప్రభుత్వ సీనియర్ అధికారులు గురువారం మెట్రోరైల్ భవన్‌లో మెట్రో ఎండీని కలిశారు. మెట్రోరైల్ ప్రాజెక్ట్ నిర్మాణం, సాంకేతిక చిక్కులు, డాక్యుమెంటేషన్ వివరాలను ఎండీ వారికి వివరించారు. టెక్నో-లీగల్ మెకానిజంపై లోతైన అధ్యయనం చేయాలని, పీపీపీ ప్రాజెక్ట్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ పద్ధతులపై అధికారులకు వివరించారు. హైదరాబాద్ ప్రాజెక్ట్ అమలులో ఏర్పడిన సమస్యలు, సవాళ్లు తీసుకున్న పరిష్కార విధానాలు వివరించారు. మంగోలియా నగరం ఉలాన్ భాతర్(ఉలాన్ బాటోర్)లో మెట్రో రైలు నిర్మించాలని మంగోలియన్ ప్రభుత్వం ఉద్దేశమని అధికారులు ఎండీకి తెలిపారు. మంగోలియా సెక్రటేరియట్‌కు చెందిన పురేవ్‌సురెన్ సరాంగెరెల్ ఆధ్వర్యంలో పలు విభాగాలకు చెందిన 20 మంది సీనియర్ అధికారులతో కూడిన అధ్యయన బృందం మెట్రోభవన్‌ను పరిశీలించింది. కార్యక్రమంలో ఆస్కికి చెందిన ప్రొ.సుబోధ్ కందముతన్, ఎ.శ్రీదేవి, హెచ్ఎంఆర్ఎస్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.